
నవ్య నక్షత్రం

# నేరం

ఆకునూరి మురళీకృష్ణ



సురేంద్ర నన్ను హత్య చేస్తాడని నేను ఊహించలేదు.

అతనికి నన్ను చంపాలన్నంత కసి, చంపే అవసరమూ వున్నాయని తెలుసు కానీ, చంపేంత ధైర్యం చేస్తాడని ఊహించకపోవడమే నేను చేసిన తప్పు. ఆ మాటకొస్తే నాలో ఏమాత్రం క్రిమినల్ మెంటాలిటీ వున్నా... సురేంద్ర నన్ను చంపడంకన్నా ముందే నేనే అతన్ని హత్య చేసి వుండేదాన్ని. నాలో క్రిమినల్ ఇన్‌స్టింక్ట్ ఏమాత్రం లేకపోవడం సురేంద్ర అదృష్టం. అయితే ఈ అదృష్టం అతన్ని నా చేతిలో చావకుండా కాపాడగలిగింది కానీ, అతని చావుని మాత్రం తప్పించ లేకపోయింది.

## స్వర్గమన్న ఇదియే...

**ఆ**ధ్యాత్మిక చింతనపై సాములోరు పెద్ద ఉపన్యాసం ఇచ్చిపడేసి
"మీలో స్వర్గానికి వెళ్లాలని కోరికున్న వాళ్లెంతమంది?" అని అడిగాడు.
అందరూ చేతులెత్తారు. ఒక వ్యక్తి మాత్రం ఎత్తలేదు.
"నీకు స్వర్గానికి వెళ్లాలని లేదా నాయనా?" అని అడిగాడు స్వాములోరు.
"నేనున్నది అక్కడే కదా షాములూ...." అన్నాడా వ్యక్తి తూలుతూ.



## సురేంద్ర ఎవరో కాదు... నా భర్త!

★★★

**సురేంద్ర, నేను ప్రేమించి పెళ్ళి చేసుకున్నాం.... పెళ్ళి చేసుకుని శత్రువులమయ్యాం! అందం, బోలెడంత ఆస్తి, తెలివితేటలు... అన్నీ మెండుగా వున్న నా చుట్టూ ప్రేమిస్తున్నానంటూ తిరిగే అబ్బాయిలకి కొదవేముంటుంది?**

కాలేజీ రోజుల్లో నా చుట్టూ ఎంతోమంది అబ్బాయిలు తిరిగేవారు. నేను కన్నెత్తి చూస్తే అదే మహాభాగ్యమని మురిసిపోయేవారు. నేను నోరువిప్పి పలకరిస్తే చాలు... ఆ పలకరింపుకే మా ప్రాణాలిస్తాం అనేవాళ్ళు.... ఇలా ఎందరినో నేను రోజూ చూస్తూనే వుండేదాన్ని.

నా అందాన్ని పొగడని, నా ఐశ్వర్యానికి అబ్బురపడని మగవారు నా ఫ్రెండ్స్ సర్కిల్లోనే లేరు... కానీ, వాళ్ళందరికీ భిన్నమయినవాడు సురేంద్ర.

సురేంద్ర పెద్ద అందగాడేమీ కాదు కానీ, చూడటానికి బావుంటాడు. ధనవంతుడు కాదు కానీ డబ్బుని లెక్కచేసే మనిషిలా కనిపించేవాడు కాదు.

అతడేనాడూ నా అందాన్ని పొగిడేవాడు కాదు... నాతోపాటు కార్లలో షికార్లకీ, ఫైవ్‌స్టార్ హోటల్స్‌కి ఎగబడేవాడు కాదు. అసలతనెపుడూ నా స్నేహంకోసం తపిస్తున్నట్లు కనపడేవాడు కాదు. ఇదిగో... సరిగా ఈ లక్షణమే నన్ను అతని వైపు ఆకర్షితురాల్ని చేసింది.

మిగిలిన మగవాళ్ళల్లా అతను నన్ను ఇంప్రెస్ చెయ్యడానికి, నాతో స్నేహం పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్నట్లు కనపడేవాడు కాదు. నన్ను కూడా అందరిలా కామన్ వ్యక్తిలాగే గుర్తించేవాడు. మాట్లాడే ప్రతీ మాటా ముక్కుసూటిగా, ఎంతో నిజాయితీగా మాట్లాడేవాడు. అతని వాస్తవిక దృక్పథం చూస్తే నాకు ముచ్చటేసింది.

చాలా కొద్దికాలంలోనే మేమిద్దరం క్లోజ్ ఫ్రెండ్స్ అయిపోయాము. ఒకసారి మా మధ్యనుండే స్నేహాన్ని 'ప్రేమ'గా నేను ఎక్స్‌ప్రెస్ చేయబోతే అతను సున్నితంగా తిరస్కరించాడు. ప్రేమకీ ఇన్‌ఫాక్చ్యేషన్‌కీ మధ్యనుండే భేదాన్ని ఎత్తిచూపించాడు.

బలహీన మనస్కులు, ఆధారపడే మనస్తత్వం వున్నవాళ్ళు ప్రేమలో తొందరగా పడతారని, అది నిజమైన ప్రేమ కాదని, తొందరపాటు ప్రేమ వ్యవహారాలు జీవితాన్ని నాశనం చేస్తాయని లెక్చరిచ్చేవాడు.

అతనలా మాట్లాడుతున్నకొద్దీ నాకు అతని మీద ప్రేమ మరింత ఎక్కువయ్యేది. అతని నిజాయితీకి నా మనసు కరిగిపోయేది.

నా పేరు మీద కోట్లకొలది ఆస్తి వుంది.

నాకు ముందూ వెనకా గార్డియన్లు తప్ప నా అనేవారెవరూ లేరు. నన్ను పెళ్ళి చేసుకుంటే, నా భర్తగా నా ఆస్తినంతా అనుభవించే అవకాశం వున్నా... దానికి ఏమాత్రం ప్రలోభపడకుండా నాకు ఒక స్నేహితుడిగా మంచీచెడూ వివరించి చెబుతున్న అతనికన్నా మంచి జీవిత భాగస్వామి నాకెవరు దొరుకుతారు?

అందుకే బాగా ఆలోచించి ఒక నిర్ణయానికొచ్చి చెప్పేశానతనికి ఓరోజు.

"మనం పెళ్ళి చేసుకుంటున్నాం" అని.

రెండు రోజులు అతనేం మాట్లాడలేదు. నా టెన్షన్ అంతా ఇంతా కాదు. మూడోరోజు సాయంత్రం అతడు తన అంగీకారం తెలియజేశాడు.

నేను ఆనందంతో గాలిలో తేలిపోయాను... అతనంత తేలికగా ఒప్పుకుంటాడనుకోలేదు. అతనలా ఒప్పుకోవడం నా అదృష్టమని మురిసిపోయాను...

కాని అది అదృష్టం కాదని తెలియడానికి మా పెళ్ళయ్యాక ఎంతోకాలం పట్టలేదు! అతను ఇష్టపడింది నన్ను కాదనీ, నా వెనుకనున్న కోట్ల ఆస్తినీ, అసలు నేనంటే అతనికి లక్ష్యమే లేదన్న నిజం క్రమంగా బయటపడుతున్నకొద్దీ కృంగిపోయాను.

అతని నిజాయితీ, డబ్బు మీద కనబరిచిన నిరాసక్తత, చివరికి నాతో స్నేహం... ఇవన్నీ నన్ను ట్రాప్‌లో పడెయ్యడానికి అతను పన్నిన అందమైన పన్నాగాలని తెలుస్తున్నకొద్దీ నా మనసు బాధతో ఆక్రోశించసాగింది.

ఇన్ని తెలివితేటలుండీ ఎంత ఫూలిష్‌గా అతని ట్రాప్‌లో పడిపోయానో తల్చుకుంటే నాకే ఆశ్చర్యమేస్తోంది.

సురేంద్రకి లేని వ్యసనం లేదు... నేను కాకుండా అతనికింకా చాలామంది గర్ల్‌ఫ్రెండ్స్ వున్నారు. నెమ్మదిగా ఒక్కో విషయం బయటపడుతోంది.

బయట పడుతున్న దగ్గరనుంచీ నా మనసు రగిలిపోతోంది.

అతని వ్యసనాలని కట్టడిచేయడానికి అతనికి డబ్బు అందకుండా చేసేదాన్ని నేను. దాంతో సురేంద్రకి నామీద కసి పెరగసాగింది.

ఒకే ఇంట్లో వుంటున్నా బద్ధ శత్రువుల్లా వుండే వాళ్ళం.

పోట్లాడుకోని రోజు వుండేది కాదు.

ఇంక లాభంలేదనుకుని నేను విడాకులకి అప్లై చేయాలని నిర్ణయించుకున్నాను. ఆ విషయం సురేంద్రకి కూడా చెప్పాను. బహుశా ఆరోజు నుంచే నన్ను హత్య చేయడానికి అతను పథకాలు వేయడం మొదలుపెట్టాడనుకుంటాను.

ఆరోజు... నేను జీవితంలో మరిచిపోలేని రోజు... సురేంద్ర నన్ను హత్య చేసిన రోజు...

ఆరోజు రాత్రి సురేంద్ర నా చేతులు పట్టుకుని ఏడ్చాడు.

తను చేసిన తప్పులకి పశ్చాత్తాపపడుతున్నానన్నాడు. ఇకనుంచీ తను వ్యసనాలకి దూరంగా వుంటానన్నాడు. సుఖంగా బ్రతుకుదామన్నాడు. విడాకులు వద్దని లాయర్‌కి ఫోన్ చేసి చెప్పమని బలవంతం చేశాడు.

నేను కూడా కొంతవరకు అతన్ని నమ్మాను. అందుకే లాయర్‌కి ఫోన్ చేసి విడాకుల ప్రతిపాదనని తాత్కాలికంగా వాయిదా వేసుకుంటున్నట్లు చెప్పాను.

ఇప్పుడు ఆలోచిస్తే తెలుస్తోంది... నేను చనిపోయాక తన మీదకి అనుమానం రాకూడదని లాయర్‌కి తన గురించి మంచిగా చెప్పించటానికి ప్రయత్నించాడు నాచేత... సురేంద్రది నిజంగా క్రిమినల్ బ్రెయినే!

ఆ రాత్రి... నిద్దట్లో ఊపిరాడనట్లుగా అనిపించి హఠాత్తుగా మెలకువ వచ్చి చూశాను.

కళ్ళ ఎదురుగా వికృతంగా సురేంద్ర ముఖం కనిపించింది.

క్షణకాలం తరువాత అర్థమయింది నాకు... జరుగుతున్నదేమిటో!

సురేంద్ర నా ముఖం మీద తలగడ వుంచి నాకు ఊపిరి ఆడకుండా బలంగా నొక్కుతున్నాడు.

అతనెంత బలంగా నొక్కుతున్నాడంటే, నా శక్తినంతా కూడదీసుకున్నా అతన్ని వెనక్కి నెట్టెయ్యలేకపోతున్నాను నేను.

ఊపిరి అందక కాళ్ళూ చేతులూ గిల గిలా కొట్టుకోసాగాయి.

సురేంద్ర తన పట్టు సడలించలేదు.

నాకు ఊపిరి అందడం పూర్తిగా ఆగిపోయింది.

క్రమంగా నేను అచేతనావస్థలోకి జారుకున్నాను.

సురేంద్ర నా నాడిని పరీక్షించి చూశాడు. వంగి నా ఎదపై తలపెట్టి గుండె కొట్టుకునే శబ్దాన్ని పరీక్షించాడు. అప్పుడు పైకి లేచాడు.

ఆ క్షణంలో అతడి ముఖంలో స్పష్టంగా కనిపించింది ఒకేఒక్క భావం... ఆశ్చర్యం! 'ఒక మనిషిని చంపడం ఇంత సులభమా' అన్న ఆశ్చర్యం!

**అంత టెన్షన్‌లోనూ అతని ఆలోచనకి నాకు ముచ్చటేసింది. అతనిది నిజంగా క్రిమినల్ బ్రెయినే. అయితే అతను అందుకు ఒప్పుకోకపోవడానికి ఇంకో కారణం కూడా వుందని అతని ముఖం చూస్తే తెలుస్తోంది. ఆ అర్ధరాత్రి దాదాపు రెండు గంటలసేపు నా శవాన్ని ఎదురుగా పెట్టుకుని గొయ్యి తవ్వి పాతిపెట్టే ధైర్యం అతనికి లేదు!**

* * *

తర్వాత సురేంద్ర ఒక పది నిముషాల పాటు ఇంట్లో కాలు కాలిన పిల్లిలా అటూ ఇటూ తిరిగాడు. బాగా ఆలోచించి ఒక నిర్ణయానికి వచ్చిన వాడిలా 'గదిలోకి వచ్చి ఒక నంబరుకి ఫోన్ చేశాడు.

ఆ నెంబర్ అతని గర్ల్‌ఫ్రెండ్ రీటాదని అర్థమయింది అతని మాటల వల్ల. రెండే రెండు నిముషాలు నెమ్మదిగా మాట్లాడి పెట్టేశాడు.

అతని చేతులు ఒణకడాన్ని బట్టి నాకు అతను చాలా భయపడుతున్నట్లు అర్థమయింది. అవును మరి.. నాకు తెలిసి సురేంద్రకి హత్య చేయడం ఇదే మొదటి సారి. అతడు నా శరీరం వైపు చూడడానికి కూడా భయపడుతున్నాడు... అదే నాకు హాయిగా వుంది.

సరిగ్గా పది నిముషాల్లో రీటా మా యింట్లో వుంది.

ఆమె ముఖంలో కూడా కొట్టొచ్చినట్లు కనబడుతోంది భయం...

ఆ తరవాత దాదాపు ఇద్దరూ పది నిముషాలు ముందు హాల్లో కూర్చుని చర్చించుకున్నారు... బహుశా నా శరీరాన్ని ఏం చేయాలన్న విషయమై అనుకుంటా...

వాళ్ళ మాటలు నెమ్మదిగా వస్తున్నాయి... ఇద్దరి కంఠాల్లోనూ ఒణుకు!

రీటా నా శరీరాన్ని మా ఇంట్లోనే గొయ్యి తవ్వి పూడ్చిపెడదామంది.

కానీ సురేంద్ర అందుకు ఒప్పుకోలేదు.

పోలీసులకి అనుమానం వచ్చి సోదా చేస్తే శవం దొరికినపుడు ఇది హత్యేనని, హత్య ఇంటిలోనే జరిగిందని తెలిసిపోతుంది. అనుమానం వెంటనే తన మీదకే వస్తుంది. అందుకే శవాన్ని ఇంట్లో పూడ్చిపెట్టడం మంచిది కాదని తేల్చేశాడు.

అంత టెన్షన్‌లోనూ అతని ఆలోచనకి నాకు ముచ్చటేసింది. అతనిది నిజంగా క్రిమినల్ బ్రెయినే. అయితే అతను అందుకు ఒప్పుకోకపోవడానికి ఇంకో కారణం కూడా వుందని అతని ముఖం చూస్తే తెలుస్తోంది. ఆ అర్ధరాత్రి దాదాపు రెండు గంటలసేపు నా శవాన్ని ఎదురుగా పెట్టుకుని గొయ్యి తవ్వి పాతిపెట్టే ధైర్యం అతనికి లేదు!

ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా నా శవాన్ని వదిలేసుకోవాలి... ఇదే అతని అభిప్రాయం.

''కార్లో ఊరి చివరికి తీసుకెళ్ళి కాలవలో పడేద్దాం'' అన్నాడు.

రీటా కూడా అందుకు ఒప్పుకుంది.

సురేంద్ర కారు తీసుకొచ్చి పోర్టికోలో వుంచాడు. పోర్టికోలోనూ, హాల్లోనూ లైట్లు ఆర్పేశాడు.

ఇద్దరూ కలిసి నా శరీరాన్ని సాయం పట్టి తీసుకువచ్చి డిక్కీలో పడుకోబెట్టారు. కారు తీసుకొచ్చి కాలవపై నున్న బ్రిడ్జి మీద ఆపారు. అక్కడ డిక్కీలోంచి నా శరీరాన్ని తీసి ఇద్దరూ చెరోవైపూ పట్టుకుని బలంగా కాలవలోకి విసిరేశారు!

వాళ్ళు ఒక రెండు నిముషాలు అక్కడే



## పాపాయి ఒంటికి ఏది మంచిది?

చలికాలంలో చర్మం పేలిపోయినట్టుగా అయి తెల్లని పొడ పేరుకుపోతుంది. దీని నివారణకు క్రీములు, లోషన్లు రాయడం సహజం. అయితే పిల్లల చర్మం సున్నితంగా ఉండడం మూలంగా కొన్ని లోషన్లు, క్రీములు వారి ఒంటికి పడక స్కిన్ అలెర్జీ వచ్చే అవకాశాలున్నాయి. సహజంగా ఇంట్లో లభ్యమయ్యే పదార్థాలతో పిల్లల చర్మ సౌందర్యాన్ని కాపాడవచ్చు.

- పాలమీది మీగడ, చిటికెడు పసుపు కలిపి పిల్లల ఒంటికి మసాజ్ చేసి అరగంటాగి స్నానం చేయిస్తే చర్మం పగలదు. పైగా మృదుత్వం సంతరించుకుంటుంది. ఏ క్రీములు రాయాల్సిన అవసరం ఉండదు.
- పిల్లలు ఆటలాడి దెబ్బలు తగిలించుకోవడం సహజం. గాయాలు నయమైనా వాటి తాలూకు మచ్చలు అలాగే వుండిపోతుంటాయి. విటమిన్ 'ఇ' టాబ్లెట్లను మీగడలో కలిపి క్రమం తప్పకుండా నల్లని మచ్చలపై రాస్తే త్వరగా చర్మం రంగులోకి మారిపోతాయి.
- పసిపిల్లల చర్మానికి అన్ని రకాల సబ్బులు పడవు. చలికాలంలో స్నానానికి సబ్బులను వాడితే చర్మం మరింత పేలిపోయినట్టుగా అవుతుంది. శనగలు, పెసర్లు కలిపి పిండి చేసి స్నానానికి ఉపయోగించడం ఉత్తమం.
- చంటిపిల్లల తల, కేశాలతో సహా చాలా సున్నితంగా వుంటుంది. గాఢ ఆమ్లాలు కల రకరకాల షాంపూలను ఉపయోగించడం కన్నా సున్నిపిండిని ఉపయోగించే తలస్నానం చేయించడం మంచిది.
- కొన్ని ప్రాంతాల్లో మరీ తెల్లవారు ఝామునే చంటిపిల్లలకు స్నానాలు చేయించాలని అంటుంటారు. చలికాలంలో ఎండ ముదిరాక స్నానాలు చేయించడం ఉత్తమం.
- చలిగా ఉందని, వేడి వేడి నీళ్లు పోస్తే చంటిపిల్లలు చాలాసేపటి వరకు హాయిగా నిద్రపోతారని చాలామంది పెద్దల నమ్మకం. వేడి వేడి నీళ్ల పిల్లల స్నానానికి ఉపయోగించడం ఆరోగ్య రీత్యా మంచిది కాదని, దీని మూలంగా సున్నితమైన వారి చర్మం ఎర్రబారి కమిలినట్టుగా తయారవుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. అంతకాదు పిల్లల చర్మం సహజత్వాన్ని కోల్పోయి, పెలుసుగా మారి తెల్లని పొడ వచ్చే అవకాశం వుంటుందనికూడా అంటున్నారు.

వుండి తిరుగుప్రయాణ మయ్యారు.

***

ఒక్క పది నిముషాల్లో నేను కూడా వాళ్ళననుసరించి ఇంటికి చేరుకోగలిగాను. నాకు ఇప్పుడు చాలా సంతోషంగా వుంది. సురేంద్ర భయపడుతున్నాడు. అతని మీద పగ తీర్చుకోగలిగే అవకాశం ఇన్నాళ్ళకి నాకు దొరికింది.

నేను ఇంటికి వెళ్ళేసరికి వాళ్ళిద్దరూ మర్నాడు ఏం చెయ్యాలన్న విషయంపై ప్రణాళిక వేసుకుంటున్నారు.

మర్నాడు ఉదయం సురేంద్ర ఏమీ తెలియనట్లు పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి నేను కనబడడం లేదని కంప్లెయింట్ ఇస్తాడు. తర్వాత రెండ్రోజులకి దొరికితే కాలవలో శవం దొరుకుతుంది. హత్యో ఆత్మహత్యో తెలియనంతగా శవం పాడైపోతుంది. సురేంద్ర మీదికి అనుమానం రాకుండా లాయర్ సాక్ష్యం పనికొస్తుంది. అవసరమైతే పోలీసులకి డబ్బిచ్చి కేస్ లేకుండా మేనేజ్ చేస్తారు... ఇదీ పథకం!

నాకు గుండె రగిలిపోయింది.

ప్రణాళికా రచన పూర్తవగానే రీటా వెళ్తానంది.

"వెళ్ళిపోతావా! రాత్రికిక్కడే వుండరాదూ... నాకు భయంగా వుంది" అన్నాడు సురేంద్ర.

"నేనిక్కడ వుంటే పోలీసులకి అనుమానం రావచ్చు... ధైర్యంగా వుండు" అని చెప్పి రీటా వెళ్ళిపోయింది.

రీటా వెళ్ళాక బెడ్‌రూమ్‌లోకి వెళ్ళాడు సురేంద్ర.

భయపడుతూనే అస్తవ్యస్తంగా వున్న దుప్పట్లూ దిండ్లని సరిచేశాడు. కిటికీ కర్టెన్ గాలికి కదిలినా ఉలిక్కిపడుతున్నాడు.

నేను భయపెట్టాల్సిన అవసరం ఏమాత్రం లేకుండానే అతను భయపడుతున్నాడు. హాల్లోకొచ్చి ఫ్రిజ్‌లో మంచినీళ్ళు తీసుకోవడానికే ఒణికిపోతున్నాడు.

రాత్రంతా నిద్ర లేకుండానే అటూయిటూ దొర్లాడు.

నిద్రలేమి వల్ల ననుకుంటా తెల్లవారుఝామున ఒక అరగంట కునుకుపట్టినట్లయింది. కానీ అతనలా ప్రశాంతంగా పడుకోవడం కొంతసేపైనా నాకు నచ్చలేదు.

దుప్పటి లాగి అతని ముఖమ్మీదకి ఒంగి "సురేంద్రా కాఫీ" అన్నాను సాధ్యమైనంత భయంకరంగా.



ఉలిక్కిపడి కళ్ళు తెరిచాడు సురేంద్ర.

నన్ను చూస్తూనే "ఆ" అంటూ నోరు తెరిచాడు భయంగా. అంతే... తెరిచిన అతని నోరూ కళ్ళు ఇంక మూతపడలేదు!

అతని భుజమ్మీద చెయ్యివేసి కుదిపాను "సురేంద్రా" అని.

ఉలుకూ పలుకూ లేదు... అప్పుడర్థమైంది నాకు, నేనిచ్చిన షాక్‌తో అతని ప్రాణం పోయిందని!

* * *

డాక్టర్ వచ్చి పరీక్షించి 'కార్డియాక్ అరెస్ట్ అని సర్టిఫై చేశాడు.

సురేంద్ర అంత త్వరగా చనిపోతాడనుకోలేదు.

తెల్లవారుతున్న దగ్గర్నించీ నెమ్మదిగా ఒక్కొక్కరూ రాసాగారు నన్ను పరామర్శించడానికి.

నాకు గాల్లో తేలిపోతున్నంత ఆనందంగా వుంది. కానీ అందరికోసం దుఃఖం నటించక తప్పడం లేదు.

మాటిమాటికీ తుమ్ముతున్న నన్ను చూసి అడిగిందొక పరామర్శకొచ్చిన పిన్నిగారు.

"ఏమ్మా జలుబు చేసిందా?"

"అవునండీ... రాత్రి కాలవలో ఈది, చలిలో పరిగెత్తుకుంటూ ఇంటికొచ్చేసరికి జలుబు చేసింది" అని నాలుక్కరుచుకున్నాను.

"కాలవలో ఈదడమెందుకూ?" అంటూ విచిత్రంగా చూసిందావిడ.

అంతలో అక్కడికి రీటా వచ్చింది.

నన్ను చూసి దెయ్యమని భయపడ్డ సురేంద్రలా ఆమెకి కూడా 'కార్డియాక్ అరెస్ట్' రాకుండా వుండడంకోసం శాయశక్తులా కృషిచేస్తూ సాధ్యమైనంత సౌమ్యంగా ఆమె వంక చూశాను.

★

## గుర్తింపు లేని పాయల్

ఒంపు సొంపులకేమీ లోటు లేకపోయినా పాయల్ రోహత్గికి రావాల్సినంత పేరు రావడంలేదు. ఎక్స్‌పోజింగ్‌కి ఏమాత్రం వెనుకంజ వేయని ఈ అమ్మాయికి అవకాశాలే రావడంలేదు. 'తవుబా తవుబా'లో రెచ్చిపోయి నటించినా ఆ సినిమా ఎవరికీ గుర్తు కూడా లేకుండా పోయింది.

'నా శరీరానికి ప్రత్యేకమైన తత్వముంది. సెక్సీగా చూపిస్తేనే నా బాడీకి గుర్తింపు' అనే ఈ అమ్మాయికి బాయ్‌ఫ్రెండ్స్ ఒక్కరు కూడా లేరట. ఇండస్ట్రీలోని ఒక్క మగాణ్ణి కూడా తాను నమ్మనని అంటోంది. ఎందుకో మరి!

అంత్యాక్షరి-27 సమాధానాలు

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 1 యు | వ | త 2 | తి 3 | శ 4 | త్రు | వు |
| మ | య 16 | త్ర | ము 17 | పా 18 | తో 19 | టి 5 |
| స 15 | ట 27 | మ | రా 28 | క్షు | సం 20 | పు 6 |
| రు | క | అం | | సా | కీ | ట |
| వ 14 | ట | దం 29 | | నం | తం 21 | పు 7 |
| నం 13 | క 26 | | | | త్తా 22 | స్త |
| ఘు | ల | పి 25 | లి 24 | గా 23 | క | కం 8 |
| మి 12 | వ | న 11 | క | టి 10 | గ | ఫ 9 |